


# అతీంద్రియ శక్తులు

డా॥ బి.వి. పట్టాభిరామ్ Ph.D

ఎమెస్కో

# అద్భుత ప్రపంచంలో...


మాట్లాడే దయ్యం . . . . . . . . . . . . . . 9
లెక్కలు చేసే కుక్క . . . . . . . . . . . . 12
టెలీపతి – బ్యాంకు దోపిడీ . . . . . . . 14
ప్రాణం తీసిన కల . . . . . . . . . . 16
దివ్య దృష్టి . . . . . . . . . . . . . . 18
ప్రీమానిషన్ . . . . . . . . . . . . . . 20
అద్భుత వైద్యం . . . . . . . . . . . . . 22
స్పర్శతో స్వస్థత . . . . . . . . . . . . . 25
లెవిటేషన్ . . . . . . . . . . . . . . . 28
వీలునామా . . . . . . . . . . . . . . 30
సూక్ష్మ శరీరం . . . . . . . . . . . . . 33
అద్భుత మహిళ నెల్యా . . . . . . . . . 36
ఇఎస్పీ– నేర పరిశోధన . . . . . . . . . 39
భావ తరంగాలు . . . . . . . . . . . 42
యూరిగెల్లర్ . . . . . . . . . . . . . 45
ఆటో రైటింగ్ . . . . . . . . . . . . . 49
బాల మేధావులు . . . . . . . . . . . 52
జ్ఞానులు రాజగురువులు . . . . . . . . 55
ప్రీకాగ్నిషన్ . . . . . . . . . . . . . . 58
జీవకాంతి . . . . . . . . . . . . . . 61
దయ్యాన్ని వదిలించిన సైంటిస్ట్ . . . . . 63
దృష్టిదోషం . . . . . . . . . . . . . . 66
టెలీపతి ప్రయోగాలు . . . . . . . . . . . 70
టెలీపతి యాదృచ్ఛికమా? . . . . . . . . 73
రచయిత కాని రచయిత . . . . . . . . 76
క్లయర్ వాయన్స్ . . . . . . . . . . . . . 79
కలల ప్రపంచం . . . . . . . . . . . . . 82
అతీంద్రియ విజ్ఞాన సాహిత్యం . . . . . 85
ఏన్ సై . . . . . . . . . . . . . . . . . 87
హిట్లర్‌ని హడలగొట్టిన అద్భుత వ్యక్తి . . 90
అతీంద్రియ శక్తుల పరిశోధన . . . . . . 93
సైకో కైనసిస్ . . . . . . . . . . . . . 95
మరో శరీరం . . . . . . . . . . . . . . 98
విచిత్ర శక్తులు . . . . . . . . . . . . 101
చేతబడి...? . . . . . . . . . . . . . 103
అంతుతేలని అద్భుత శక్తులు . . . . . 109
డౌసింగ్ . . . . . . . . . . . . . . 112
అతీంద్రియ విజ్ఞానం . . . . . . . . . 115
ఎగిరే పళ్ళాలూ.... గ్లాసులూ . . . . . 117
రష్యాలో అతీంద్రియ విజ్ఞానం . . . . 119
నకిలీ శక్తులు . . . . . . . . . . . . 122
క్లెయర్‌వాయన్స్ కలలు . . . . . . . . . 125
కార్ల్ నికోలైవ్ . . . . . . . . . . . . 128
అంతుచిక్కని అనంత రహస్యాలు . . . 131
నౌకల్నీ, విమానాల్నీ
దిగమింగే అదృశ్యశక్తి . . . . . 134
విశ్వాసాలు జబ్బులను
నయం చేస్తాయా? . . . . . . . 137
కలలు కల్లలేనా? . . . . . . . . . . . 141
చివరిగా.... . . . . . . . . . . . . . . 143

# మాట్లాడే దయ్యం

దయ్యాలున్నాయా?... అవి మాట్లాడుతాయా?

తీరని కోరికలను తీర్చుకోటానికి బతికున్న వారిని పీడిస్తాయా? అనే విషయంపై తర్జనభర్జనలు అనాదిగా జరుగుతూనే ఉన్నాయి. ఇంతవరకు ఉన్నాయని చూపిన ఉదంతాలన్నీ ఉత్తుత్తి కథలని తేలిపోయింది. అయినా ప్రజల్లో ఇంకా ఈ అనుమానం పోలేదు. ఉన్నాయని అనుకుంటూ, లేవని కొట్టిపడేస్తూ, అటూ, ఇటూ తేల్చుకోలేనివారు ఈ సమాజంలో కోకొల్లలు. వారికి ఈ సంఘటన కనువిప్పు కలిగించగలది.

1762వ సంవత్సరంలో లండన్ మహానగరంలోని దాదాపు ప్రతి పత్రిక ఒక వార్తకు విశేషంగా ప్రచారం ఇచ్చింది. లండన్ నగరంలోని కాక్‌లేన్‌లో ఒక ఇంట్లో దయ్యం ప్రవేశించిందనీ, ఆ దయ్యం మాట్లాడుతుందనీ, ఎన్నో వింతపనులు చేస్తుందనీ పత్రికలు ప్రచురించాయి.

ఈ విషయం తెలిసిన వెంటనే కొందరు డాక్టర్లు, విమర్శకులు, రచయితలు ఆ ఇంటికి వెళ్ళారు. ఇంటి యజమాని కెంట్ వారితో "ఆ దయ్యం ఎవరోకాదనీ, ఇటీవలనే మరణించిన తన భార్యే దయ్యమై పీడిస్తుందనీ, సరిగ్గా రాత్రి ఎనిమిది గంటల సమయంలో వచ్చి అనరాని మాటలు అంటూం"దనీ మొత్తుకున్నాడు.

తరువాత పద్నాలుగేళ్ళ ఒక అమ్మాయిని వారికి పరిచయం చేసి – "ఆమె తన భార్యకు మొదటి భర్త వలన కలిగిన సంతానమనీ, ఆరు నెలల ప్రాయంలో ఉండగానే ఈ పాప (ఎలిజబెత్) తనవద్దకు వచ్చిందనీ, అప్పటినుండి తాను కన్నకూతురులా చూసుకుంటున్నా"నని చెప్పాడు.



# లెక్కలు చేసే కుక్క

**అతీంద్రియ శక్తులు మానవులకే పరిమితం అనుకుంటున్న రోజుల్లో రష్యా దేశానికి చెందిన వ్లాడిమిర్ దురోవ్ అనే యువకుడు తన పెంపుడు కుక్కతో అద్భుతమైన శక్తులను ప్రదర్శింపజేసి ప్రపంచ ప్రఖ్యాతి చెందాడు.**

దురోవ్ బయాలజీలో డిగ్రీ పొంది, ఉద్యోగం కోసం తిరిగి తిరిగి చివరకు ఒక సర్కస్ కంపెనీలో చేరాడు. అందులో అతను చెయ్యవలసిన పనల్లా తర్ఫీదు చేయబడిన ఎలుగుబంట్లు, కుక్కల ఆలనా పాలనా చూడటం, ప్రదర్శన సమయంలో వాటిని జాగ్రత్తగా తీసుకు వచ్చి రంగస్థలం మీద ఉండే “ఏనిమల్ మాస్టర్”కి అప్పగించడం. తను చదివిన చదువుకి, చేస్తున్న పనికి ఏమాత్రమూ సంబంధం లేకపోయినా పొట్టగడవటానికి ఈ పనిచేయక తప్పలేదు. సాఫీగా పోతున్న అతని జీవితంలో ఒకరోజు జరిగిన హఠాత్సంఘటన అతని జీవితాన్నే మార్చేసింది.

ఒక సాయంత్రం మామూలుగా అతను ఒక ఎలుగుబంటిని తీసుకుని రంగస్థలం మీదకు వస్తూండగా, ఉన్నట్లుండి ఆ ఎలుగుబంటి పట్టు తప్పించుకుని, ప్రేక్షకులవైపు లంఘించుకుంది. పరుగెట్టుకుంటూ వెళ్ళి దాన్ని పట్టుకున్నా, దురోవ్ మీద తిరగబడి రక్తం కారేలాగా రక్కి పారిపోసాగింది. అయినా సరే, విడువక ఒళ్ళంతా రక్తం కారుతున్నా ఎలుగబంటిని పట్టుకుని దాని జూలును రెండు చేతులతో బిగించి పట్టుకుని దాని మొహాన్ని తనవైపు తిప్పుకున్నాడు. అంతే ! ఏం జరిగిందో తెలీదు. కళ్ళూ, కళ్ళూ కలుసుకోగానే అంతవరకు భీకరంగా పోట్లాడిన ఎలుగు ఒక్కసారిగా తలవంచుకుని దురోవ్‌ని అనుసరించింది.



# టెలీపతి - బ్యాంకు దోపిడీ

అతీంద్రియ శక్తులను గురించి పరిశోధనలు రెండవ ప్రపంచయుద్ధ కాలంనుంచి వేగం పుంజుకున్నాయి. అసలు అతీంద్రియ శక్తులు నిజమో, కాదో అనే ఆలోచనలు అందరికీ కలిగినట్లే స్టాలిన్ లాంటి ప్రముఖులకు కలిగాయి ఆ రోజుల్లో.

స్టాలిన్ నిర్మిస్తున్న రాజ్యాంగ వ్యవస్థకూ, అతీంద్రియ విజ్ఞానానికీ ఎలాంటి సంబంధమూ లేకపోయినప్పటికీ – నిజ నిజాలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ఆయన 1940లో స్వయంగా ఒక పరీక్ష జరిపించారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో 'టెలిపతి' ప్రదర్శించిన వారిలో వోల్ఫ్ మెస్సింగ్ ప్రసిద్ధుడు. ఆయన పోలెండ్ దేశస్థుడైనప్పటికీ ప్రపంచమంతా ఆయన పేరు మారుమ్రోగింది. స్టాలిన్ ఆయనను పిలిచాడు. "కథలు చెప్పడం కాదు, కళ్ళెదుట చేసిచూపించు – నమ్ముతాను" అన్నాడు.

స్టాలిన్ సవాలును మెస్సింగ్ ఆమోదించాడు. తన విద్యను ప్రదర్శించటంలో విఫలుడైతే పర్యవసానం ఏమిటో మెస్సింగ్‌కు తెలుసు. వైఫల్యం లేదు కనుక మెస్సింగ్ భయపడలేదు. తన అతీంద్రియ శక్తి పట్ల ఆయనకంత విశ్వాసం ఉంది.

**నోరు మెదపకుండా, సౌంజ్ఞలు చేయకుండా, రాసి చూపించకుండా తన మనసులో వచ్చిన ఆలోచనలను స్పష్టంగా ఎదుటివాడి మనసులో ప్రవేశ పెట్టగలగటం మెస్సింగ్‌కు**

